నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ సాగు చేయాలి

● ప్రాంతీయ ఉద్యానవన అధికారి జగన్

కేసారంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటుతున్న అధికారులు

సూర్యాపేట రూరల్, జూన్ 8 : నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్‌పామ్ తోటలు సాగు చేసి ఆదాయం పొందాలని సూర్యాపేట ప్రాంతీయ ఉద్యానవన అధికారి కన్న జగన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కేసారం గ్రామంలో దండ మురళీధర్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆయిల్‌పామ్ తోటలను సాగు చేసి ఆదాయం పొందాలని సూచించారు. పంట కూలి ఖర్చులు తక్కువ, కోతుల బెడద ఉండదన్నారు. పంట దిగుబడిని ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే విక్రయిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పతంజలి ఆయిల్‌పామ్ కంపెనీ మేనేజర్ హరీశ్, జూనియర్ మేనేజర్ శశికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ యానాల సుధాకర్‌రెడ్డి, జైన్‌డ్రిప్ ప్రతినిధి మల్లేశ్ పాల్గొన్నారు.

మాజీ సైనికాధికారి మధుసూదన్‌రావుకు దేశ రత్న అవార్డు

రత్న పురస్కార్ జాతీయ కమిటీ దేశరత్న అవార్డుకు ఎంపికైన జిల్లా అధ్యక్షుడు గుండా మధుసుదన్‌రావు

కోదాడ టౌన్, జూన్ 8 : ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ స్టేట్ కో ఆర్డినేటర్, మాజీ సైనిక అధికారి, కోదాడకు చెందిన గుండా మధుసూదన్‌రావు దేశ రత్న అవార్డుకు ఎంపికయ్యారు. మధుసుదన్‌రావు చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి రత్న పురస్కార్ జాతీయ కమిటీ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా శనివారం కోదాడ పట్టణంలోని స్వర్గీయ కర్నల్ సంతోష్‌బాబు విగ్రహం వద్ద వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మధుసూదన్‌రావును ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ భవిష్యత్‌లోనూ మధుసూదన్‌రావు సేవా కార్యక్రమాలను విస్తరించి మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. మధుసూదన్‌రావు మాట్లాడుతూ.. సమాజ సేవకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జిల్లా ఇన్‌చార్జి జగనీ ప్రసాద్, ఐవీఓ పీఆర్‌ఓ ఎస్.రమేశ్, వాసవీ యూత్ క్లబ్ అధ్యక్షుడు అనంత చక్రవర్తి, జనరల్ సెక్రటరీ భరత్‌చంద్ర, సతీశ్‌కుమార్, యాద కిరణ్ పాల్గొన్నారు.

మైనార్టీ ఉద్యోగుల సదస్సు

నీలగిరి, జూన్ 8 : నల్లగొండలోని టీఎన్‌జీఓ భవనంలో శనివారం ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత మహ్మద్ అబ్దుల్ రషీద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘం అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి ఆయన చేసిన కృషిని సంఘం నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్, జనరల్ సెక్రటరీ మాజిద్ హుస్సేన్, సెక్రటరీ ఆజమ్, జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దిన్, జనరల్ సెక్రటరీ మహ్మద్ అబ్దుల్ నజీర్, నాయకులు అబ్దుల్ జబ్బార్, అబ్దుల్ జాఫర్, అబ్దుల్ ఖదీర్, బషీర్ బేగ్, మత పెద్దలు బషీరొద్దీన్, షాబొద్దీన్ హాష్మి, అహ్మద్ కలీం, కౌన్సిలర్ బషీరుద్దీన్, మాతంగి సత్యనారాయణ, ఇంతియాజ్ అలీ, డాక్టర్ జానిమియా, హాషం, జాఫర్, చాంద్ పాషా, డాక్టర్ ఏఏ ఖాన్, అబ్దుల్ బారి పాల్గొన్నారు.

ప్రత్యేక విద్యార్థుల దినోత్సవం

ప్రత్యేక అవసరాలుగల విద్యార్థులతో ఉపాధ్యాయులు

చిట్యాల, జూన్ 8 : స్థానిక భవిత కేంద్రంలో శనివారం ప్రత్యేక అవసరాలు గల పిల్లల దినోత్సవాన్ని నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్సీ బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయవద్దని, వారిని పాఠశాలల్లో చేర్పించి విద్యనందించాలని సూచించారు. ప్రత్యేక ఉపాధ్యాయురాలు ఆవుల గీత, జడ్పీహెచ్ఎస్, యూపీఎస్‌ల హెచ్ఎంలు కరుణాకర్‌రెడ్డి, భిక్షపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

★బ్యాట్రి, సెల్ఫ్ మోటార్ ఆటో ఎలక్ట్రికల్ వర్క్ పని వచ్చినవారు కావలెను. పురుషులు మాత్రమే. Ph: 9849727105. NT-333877

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం

మరిన్ని వివరాలకు: నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777196	తొలుపులి: 9182777638

కేసుల రాజీతో ప్రశాంత జీవనం

● సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్

కోదాడ టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌సుందర్

హుజూర్‌నగర్, జూన్ 8 : లోక్ అదాలత్‌లో కేసులను రాజీపడటం ద్వారా ఇరువర్గాలు ప్రశాంతమైన జీవనాన్ని గడుపొచ్చని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని కోర్టులో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులను, పోలీస్ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆస్తి వివాదాల కారణంగా ప్రజలు ఎక్కువగా క్రిమినల్ కేసుల బారిన పడుతున్నారని దాంతో వారి భవిష్యత్ అంధకారంగా మారుతుందని తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. ఇగోలు, పంతాలు, పట్టింపులే కేసులు రాజీ పడకపోవడానికి కారణమన్నారు. ఒక్కసారి అవి పక్కన పెడితే రాజీతో అంతా ప్రశాంతమే అన్నారు. లోక్ అదాలత్‌లో 506 క్రిమినల్, 8 సివిల్ కేసులు పరిష్కారమయ్యాయి. వివిధ కేసులో జరిమానాల రూపంలో రూ.3,36,500 ప్రభుత్వ ఖజానాకు జమ అయింది. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య, లోక్ అదాలత్ సభ్యులు చనగాని మహేశ్, కాంత్రి, వెంకటేశ్వర్లు, యాదగిరి, సురేశ్, కాల్వ శ్రీనివాస్‌రావు, నాగార్జున, రమణారెడ్డి, సైదా, ఎస్ఐ ముత్తయ్య, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం : కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌సుందర్

కోదాడ టౌన్ : రాజీ మార్గమే రాజ మార్గమని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శ్యామ్‌సుందర్ అన్నారు. కోదాడ కోర్టుల్లో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 3,847 కేసులు పరిష్కారమయ్యాయి. రూ.16,87,920 జరిమానాగా ప్రభుత్వ ఖజానాకు జమ అయింది. కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సీహెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కె మూర్తి, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు తాటి మురళీ, నాళం రాజన్న, అర్వపల్లి పవన్, ఆవుల మల్లికార్జునరావు, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రామ్, పాలేటి నాగేశ్వర్‌రావు, ఈదుల కృష్ణయ్య, రంజాన్, పాషా, దావీదు, ఉయ్యాల నర్సయ్య, మందా వెంకటేశ్వర్లు, బెల్లంకొండ గోవర్ధన్, నాగుల్ పాషా, శరత్ పాల్గొన్నారు.

సూర్యాపేట లీగల్ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏకమైన జంట

ఏకమైన 12 జంటలు

సూర్యాపేట లీగల్ : లోక్ అదాలత్‌లో భాగంగా చిన్న చిన్న తగాదాలతో విడిగా ఉంటున్న 12 జంటలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్.గోవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి పి.శ్రీవాణి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.ప్రశాంతి కౌన్సిలింగ్ నిర్వహించి కలిసేలా చేశారు. ఈ సందర్భంగా భార్యాభర్తలు విడిపోవడం వల్ల పిల్లలకు ఎదురయ్యే ఇబ్బందులు, బాధలను వివరించారు. ఏకమైన జంటలు సూర్యాపేట మండల పరిధికి చెందినవారు.

బూర్గులతండాలో వైద్య శిబిరం

వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు

నేరేడుచర్ల, జూన్ 8 : మండలంలోని బూర్గులతండాలో ఓరియంటల్ ఇన్సూరెన్స్, రివర్ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి వచ్చిన పలువురి నుంచి రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. కార్యక్రమంలో ఓరియంటల్ ఇన్సూరెన్స్ డీజీఎం సావిత్రి, వినయ్, సాగర్, సూర్యాపేట, మేనేజర్ సాయి, అసిస్టెంట్ మేనేజర్ చౌహాన్, వైద్యాధికారులు మోతీలాల్, రవీందర్‌రెడ్డి, రాజు, సమున్, లింగయ్య, అమీర్, మాజీ సర్పంచ్ రోజా నాగునాయక్, కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

గర్భిణులు క్రమం తప్పకుండా టీకాలు తీసుకోవాలి : వైద్య సిబ్బంది

నూతనకల్, జూన్ 8 : గర్భిణులు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు తీసుకోవాలని వైద్య సిబ్బంది అన్నారు. మండలంలోని ఎర్రపహాడ్, పెదనెమిల, తాళ్లసింగారం, వెంకేపల్లి గ్రామాల్లోని సబ్ సెంటర్లలో శనివారం గర్భిణులు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీకాలు వేసి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యమ నేత సుధాకర్‌కు పలువురి నివాళి

నాగారం, జూన్ 8 : తెలంగాణ ఉద్యమకారుడు, గాయకుడు, మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి (డప్పు) సుధాకర్ శుక్రవారం గుండెపోటుతో మరణించారు. శనివారం భౌతికకాయాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఉద్యమ గాయని వేముల పుష్ప, తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ వేముల నరేశ్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. అలాగే జడ్పీటీసీ కడియం ఇందిరాపరమేశ్వర్ రూ.10 వేలు, కన్నెబోయిన బాలమణి రూ.5 వేలు, టీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అభినయ శ్రీనివాస్ సహకారంతో విజయ్‌కుమార్ రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నరేశ్, వెన్నెల నాగరాజు, శ్రీధర్, వెంకట భిక్షం, దశరథ, జాజుల వీరయ్య, పాలకుర్తి శ్రీకాంత్, గడ్డం ఉదయ్, ఉపేందర్, సాయి యాకన్న, నరేందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

● జడ్పీటీసీ రాపోలు నర్సయ్య

● విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



మఠంపల్లి : పాఠ్య పుస్తకాలను అందజేస్తున్న ఎంపీపీ పార్వతి

నేరేడుచర్ల, జూన్ 8 : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తున్నదని జడ్పీటీసీ రాపోలు నర్సయ్య అన్నారు. శనివారం ఎంఈఓ చత్రునాయక్‌తో కలిసి ప్రభుత్వం నుంచి వచ్చిన పాఠ్య పుస్తకాలు, నోట్స్‌లను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తున్నదని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఎంఈఓ చత్రునాయక్ మాట్లాడుతూ.. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు 8,549 పుస్తకాలు, 9,086 నోట్‌బుక్స్ రాగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎంలు బాలు, సత్యనారాయణ, ఉపాధ్యాయులు శ్రీను, సత్యనారాయణ, నవీన్‌కుమార్, వీరారెడ్డి, ఎంఆర్ సిబ్బంది ప్రతాప్, శ్రీనివాస్ రెడ్డి, పద్మ పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను ఎంఈఓ పానుగోతు చత్రునాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే సౌకర్యాలను విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు 9,880 పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ 12,974 రాగా విద్యార్థులకు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఎంపీపీ పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీల్లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ ప్రభుదాస్, మాజీ సర్పంచ్ రామారావు, హెచ్ఎంలు ఇంజమూరి చిరంజీవి, రామకృష్ణ, జానకిరాములు, వెంకట్రామ్, పవన్‌కుమార్, సతీశ్‌కుమార్, సీఆర్పీలు జోనస్, కమల, నాగమణి, ఎల్‌డీ ఏబాలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

గరిడేపల్లిలో..

గరిడేపల్లి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసిన 11,850 పాఠ్య పుస్తకాలు, 16,500 నోట్‌బుక్స్‌ను ఆయా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు ఎంఈఓ పి.చత్రునాయక్ పంపిణీ చేశారు. మండలంలోని కీతవారి గూడెం హెచ్ఎం ఎం.సువర్ణ ఆధ్వర్యంలో బడిబాటలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నప్ప, రవీందర్‌రెడ్డి, సాయిలు, జానకిరాములు, సీర్పీలు రామకృష్ణ, అశోక్‌కుమార్, రాములు, ఉమ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జలాల్‌పురంలో బడి బాట..

తిరుమలగిరి : మండలంలోని జలాల్‌పురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పలువురు విద్యార్థులను బడిలో చేర్చుకున్నారు.

మేళ్లచెర్వు : బడీడు పిల్లలను పనికి కాకుండా బడిలో చేర్పించాలని కోరుతూ మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో అందే నాణ్యమైన విద్య, వసతులు, సౌకర్యాలను తెలిపి కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ నర్సయ్య, ఎంఈఓ చత్రునాయక్



గరిడేపల్లి : గరిడేపల్లిలో పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈఓ చత్రునాయక్

మృగశిర కార్తె సందడి

చిలుకూరులో చేపలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

నేరేడుచర్ల/చిలుకూరు, జూన్ 8 : మృగశిర కార్తె ప్రవేశం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నాన్‌వెజ్ మార్కెట్లలో శనివారం సందడి నెలకొన్నది. చేపలు తింటే మంచిదనే నానుడి ఉండడంతో ప్రజలు ప్రజలు పెద్ద ఎత్తున చేపల కొనుగోళ్లకు ఎగబడ్డారు. కొనుగోలుకు డిమాండ్ పెరగడంతో విక్రయదారులు ధరలను సాధారణ రోజుల్లో కంటే ఎక్కువగా పెంచి అమ్మకాలు జరిపారు. చికెన్, మటన్ విక్రయ కేంద్రాల్లోనూ కోలాహలం కనిపించింది

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

అన్నారంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న 1998-99 బ్యాచ్ విద్యార్థులు

పెన్‌పహాడ్, జూన్ 8 : మండల పరిధిలోని నాగులపాటి అన్నారం ఉన్నత పాఠశాల 1998-99 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులంతా శనివారం అన్నారంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆట పాటల్లో పాల్గొని సహపంక్తి భోజనం చేశారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు : ఏఓ

నూతనకల్, జూన్ 8 : దుకాణదారులు రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే చట్ట రీత్య చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి మురళి అన్నారు. శనివారం మండలంలోని ఎరువులు, విత్తనాల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. రైతులు డీలర్ల వద్ద విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసినప్పుడు తప్పక బిల్లులు తీసుకుని భద్రపరుచుకోవాలని సూచించారు. డీలర్లు తమ లైసెన్స్‌ను, స్టాక్ బోర్డును కనిపించేలా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఏఈఓ జానయ్య ఉన్నారు.

విద్యుదాఘాతంతో బర్రెలు మృతి

ఆత్మకూర్.ఎస్, జూన్ 8 : విద్యుదాఘాతంతో మూడు బర్రెలు మృతిచెందాయి. ఈ ఘటన మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన పిడమర్తి కవిత, పిడమర్తి జ్యోతి, పిడమర్తి భద్రమ్మకు చెందిన బర్రెలను మేతకు వదలగా గ్రామానికి చెందిన రేపాల సీతయ్య పొలంలో విద్యుత్ వైర్లు నేలపై ఉండడంతో మేతకు వెళ్లిన బర్రెలు వాటిని తొక్కడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాయి. రూ.2 లక్షలకు పైగా నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

రామాపురంలో..

చిలుకూరు : మండలంలోని రామాపురంలో గ్రామానికి చెందిన వేముల లింగయ్య బర్రె రోజువారీగా పొలంలో మేతకు వెళ్లగా తెగిపడిన విద్యుత్ తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. సుమారు రూ.80 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల, జూన్ 8 : నేరేడుచర్ల పట్టణంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్ వెడల్పులో భాగంగా విద్యుత్ స్తంభాలు, ఫీడర్-1 కింద 11కేవీ లైన్ మార్చిడి పనులు చేపడుతున్నందున ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నందున ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

అంతిమ సంస్కారాలకు ఆర్థిక సాయం

పెన్‌పహాడ్, జూన్ 8 : మండలంలోని మాచారం అవాసం అనిరెడ్డిగూడెంకు చెందిన అక్కెనపల్లి సోమమ్మ (75) అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. నిరుపేద కుంటుంబం కావడంతో దహన సంస్కారాల కోసం గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం మురహరిరెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బొల్లక సౌడయ్య, భూక్యా చిత్తరంజన్, గండమళ్ల నాగార్జున ఉన్నారు.

భార్య వేధింపులు తాళ లేక భర్త ఆత్మహత్య

హుజూర్‌నగర్, జూన్ 8 : భార్య, అత్తింటివారి కుటుంబ సభ్యుల వేధింపులు తాళలేక భర్త ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన హుజూర్‌నగర్‌లో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హుజూర్‌నగర్‌లోని సీతారాంనగర్ కాలనీలో చిట్టిప్రోలు రంజిత్ (32) భార్యతో కలిసి నివసిస్తున్నాడు. ఇటీవల వారి మధ్య మనస్పర్థలు తలెత్తాయి. దాంతో ఆమె వేరుగా ఉంటుంది. ఈ నేపథ్యంలో రంజిత్ అత్త కుటుంబ సభ్యులు, తన భార్య వేధింపులు ఎక్కువడంతో తాళలేక శనివారం ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. రంజిత్ తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ముత్తయ్య తెలిపారు. రంజిత్ ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ట్రాక్టర్ పైనుంచి పడి డ్రైవర్ మృతి

కోదాడ రూరల్, జూన్ 8 : ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పైనుంచి పడి డ్రైవర్ మృతి చెందాడు. ఈ ఘటన శనివారం మండలంలోని దొరకుంట శివారులో శుక్రవారం రాత్రి జరిగింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దొరకుంట గ్రామానికి చెందిన కొమ్మగాని ఉపేందర్ (31) వ్యవసాయ పనులు ముగించుకుని రాత్రి వేళలో ట్రాక్టర్ తోలుకుంటూ ఇంటికి తిరుగు ప్రయాణమయ్యాడు. కాగా ప్రయాణంలో ట్రాక్టర్ గుంత నుంచి వెళ్లడంతో నడుపుతున్న ఉపేందర్ ఒక్కసారిగా ఎగిరి కిందపడ్డాడు. అదే ట్రాక్టర్ అతడి పైనుంచి వెళ్లడంతో మృతి చెందినట్లు తెలిపారు. ఉపేందర్ భార్య మమత ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE
(C/o. NCL Industries Limited - Nagarjuna Cement)
Simhapuri, Mattampally Mandal, Suryapet District – 508204

WALK-IN INTERVIEW

Teachers for **Social Studies (High School), English (Middle & High School) – B.Ed Graduates** in relevant subjects having minimum of 2 years' experience in a reputed School.

Candidates meeting the above criteria may **walk-in** for an interview, with their testimonials between **8.30 am and 5.00 pm on 10th & 11th June 2024 (Monday & Tuesday)** at **NCL HIGH SCHOOL & JUNIOR COLLEGE** Simhapuri, Mattapalli Village Mattampally Mandal, and Suryapet District – 508204.

Contact No: +91 9490436818 or +91 7997991494.